# డబ్బుంటే అంతమోజా

రచయిత్రి :
శ్రీమతి T. జయలక్ష్మి

★

కాలం మారింది. మనమూ మారాలి. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మధ్యతరగతి కుటుంబీకుల పరిస్థితి కూడా రానురాను దిగజారిపోతున్నది. లక్షల ఆస్తి వున్నవాళ్ళు అనుకున్నది క్షణాల్లో జరుపుకొంటారు. కావాలన్నది చిటికెలో తెప్పించుకొంటారు. కాని ముందుచూపు వున్నవాళ్ళకు చిరకాలం ఆ డబ్బు తన కళ్ళకు కనిపిస్తూనే వుంటుంది. ఆ జాగ్రత్తలేని అసమర్థులు వుంటారు కొందరు. వారికి చిరకాలం కాకపోయినా తన చివరి క్షణంలోనైనా వున్నంతలో రెండవభాగంకూడా మిగల్చరు అప్పులు మాత్రం పట్టుకొంటే పది లక్షలైనా వుంటాయి. అంటే డబ్బును వాళ్ళు మంచినీళ్ళప్రాయంలా ఖర్చుచేస్తారన్నమాట. తను వెనుకేసుకురాకపోయినా వున్న దాన్నయినా పదిలపరచుకోలేరు. ఇలా చేస్తేవున్న కొద్దో గొప్పో పొలం వున్న ఇల్లుతోసహా అన్నీ అమ్మకాని కొస్తాయి.

ఇవికాక ఆడపడుచులకు పాత అలవాటుగా మామూళ్ళని సారెలు గీరెలు ఇంకా ఏవేవో పద్ధతులు నెరవేర్చాలంటారు. కూతుళ్ళకు ఎన్నైనా పెట్టాలంటారు కాని. కొడుకూ కోడళ్ళను ఏ తల్లీ పట్టించుకోదే. కొడుకు మాత్రం తన రక్తం పంచుకు పుట్టినవాడుకాదా. కోడలూ తన కూతురుతో సమానమైన కూతురులాంటిదేకదా. తనంటే ఇష్టపడే ఆడబడుచులకు ఇప్పటికే ఏదో ఒకటి వచ్చినప్పుడల్లా ఇచ్చిపంపాలని చేతిలో డబ్బులేకుంటే వున్న యిల్లయినా తాకట్టుపెట్టి వాళ్ళడిగినవి అడగనివి ఇచ్చి పంపిస్తూంటారు.

కొడుకు కర్కోటకుడైతే ఇలాటివేమీ జరగనివ్వడు. తనతో సమానమేకదా తన తోడబుట్టిన చెల్లిలేకదా అని కూడా ఆలోచించడు. తనేమిటో తన సంసార బాధ్యతలేమిటో అని తన స్వార్థం చూసుకొంటారు. తన రక్తం పంచుకొని పుట్టిన చెల్లెలని అతనికుంటుంది కాని ఆ మచ్చను మాపుతుంది అతని ఇల్లాలు. ఆవిధంగా మార్చుకొంటుంది. అతని తలిదండ్రులను కూడా అతని మనసులోనుంచి చెరిపేస్తుంది. ఇలాటి ఇల్లాలివల్ల అతను తలిదండ్రుల అనురాగం అప్యాయతను కూడా నోచుకోలేదు. కాని భార్య పెట్టిన ఆంక్షలకు భయపడి కొన్నాటికి గంగిరెద్దులా తల వూపుతుంటారు. భార్యవైపే మొగ్గుచూపిస్తూంటారు. కఠినంగా వుండే కొడుకు కథ ఇది. భార్యకు లొంగిపోయిన కొడుకు కథ ఇదైతే తల్లికి భయపడి భార్యను కూడా నిర్లిప్తం పర్చాల్సిన పరిస్థితి వచ్చిన కొడుకు కదే ఇది.

మంచి మనసున్న కొడుకు కథ. వెన్నలాంటి మనసున్న కొడుకు వృత్తాంతమెలా వుంటుందీ అంటే అతని మంచితనాన్ని ఆసరాచేసుకొని వున్నదంతా వూడ్చిపెట్టాలని చూస్తుంది అతని తల్లి. అయినా పర్వాలేదు వాళ్ళ క్షేమమే తన క్షేమమని తలుస్తాడు అవసరమైతే తన జీవితాన్నయినా పణంగా పెట్టాలని చూస్తాడు. అతని భార్యకూడా అతనికిమల్లే అయితే అతనితో సహకరిస్తుంది. అతని మనసులో ఆమెపట్ల పూర్తి విశ్వాసంతో ప్రేమతో నిండివుంటుంది. మరొక విధంగా బాధగా వుంటుంది. తనతో సహకరిస్తున్న తన ఇల్లాలికి పూర్తి స్వేచ్ఛ, స్వతంత్రం ఇవ్వలేక పోయాయని ఆమె కోరిన విధంగా తన భర్త తను ఏకాంతంగా వుండాలని తన భర్తా బిడ్డలు తను ఏర్పరచుకొన్న గుడి కావాలని కోరికవుంటుంది. కాని ఆ విషయం బయటపెట్టదు. కాని అది అర్థంచేసుకోలేనంత అసమర్థుడు కాదు భర్త.

భార్య మనసునెరిగినవాడు తను అయినా ఏంచేయగలడు. తన ఇల్లు ధర్మసత్రంలాంటిది. ఎప్పుడూ ఎవరో ఒకరు వస్తూనే వుంటారు. ఏదో ఒకటి శుభకార్యం జరుగుతూనే వుంటుంది. కాని ఇవన్నీ ఎప్పటికి పూర్తవుతాయో తన మనసెప్పుడు ఖాళీగావుంటుందోనని ప్రతిక్షణం మనసులో మథనపడుతూనే వుంటాడు. ఇవన్నీ తన జీవితం ముగిసిపోయిన తర్వాతకూడా వుండేవే కనుక తను పడే బాధకాక తన జీవిత ప్రియసతిని కూడా బాధలకు గురిచేయడం ఇష్టంలేదు. అందుకే ఇక రెండు

సంవత్సరాల వరకు మాత్రమే ఈ ఇంటి బాధ్యతలు తనవి. తర్వాత వాళ్ళ ఇష్టం. ఇక నావల్లకాదు. ఈ బరువు నా భార్య ఒడిలో ఏకాంతంగా వున్న సమయంలో తీరాల్సిందే. ఆ ఏకాంతం రోజుకు ఒకసారికూడా రాదు. భార్యదగ్గర వున్నంతసేపూ బరువు బాధ్యతలు తెలియవు. అలా అల్లుకుపోతాడు పసిపిల్లాడిలాగా.

భార్య అందరితో మంచిగనే వుంటుంది. అందరిని నవ్వుతూనే ఆహ్వానిస్తుంది. ఇదేవిధంగా వున్న భార్యాభర్తలు రోజా గిరిష్‌కుమార్. మంచి మనసున్న వ్యక్తి గిరీష్‌కుమార్ అతనికి తగ్గ యిల్లాలనిపించుకుంది రోజా. కాని ఒక్క విషయంలో మాత్రం మనసు మార్చుకోలేక పోతోంది. అతని బందుత్వంలో వున్న వ్యక్తి అతని మేనత్త లక్షల ఆస్తిపరురాలు కాని పరమ పిసినారితనం. చాదస్తవు మనిషి. వీళ్ళ మంచితనాన్ని తన స్వార్థానికి వాడుకొంటుంది. ఆవిడ వయసు నలభై ఐదు యాభై లోపు వుంటుంది ఇంకా కూడా (ఇంత వయసు వచ్చినా కూడా) తన తల్లేనని పుట్టినిల్లు) రోజాని పరాయి మనిషి గానె చూస్తుంది. ఆ భార్యాభర్తలను చూసి కొందరు ముచ్చటపడితే తను మాత్ర వుడుక్కుంటుంది. రోజా గిరీష్ పిక్చర్ కెళ్ళినా, షికారుకెళ్ళినావూరుకోదు. రోజాను ఎప్పటికీ వంటింటి కుందేలుగానే వుండాలని. ఒక వూరూ, షికారూ, వక్కింటికి ఇలా ఎక్కడికీ వెళ్ళకూడదని ఆవిడ ఆంక్షలు. అయినా పక్కింటికి వెళ్ళి అదే పనిగా కూర్చోవడం రోజాకు అలవాటు లేదు. ఇవి భర్త గిరీష్. అత్త మామలు పెట్టాల్సిన ఆంక్షలు. ఈవిడేమిటి తనని ఇలా హింసిస్తుంది.

తను కానివాళ్ళమ్మాయిని కాబట్టేకదా ఈవిడిలా హింసిస్తుంది అసలిదంతా రావడానికి కారణం ఆవిడ కూతుర్ని! చేసుకోలేదనే కదా! ఈయనగారు వుండే ఆ పిల్లనే చేసుకో వచ్చుకదా. కాని ఆయనేకదా అయిన వాళ్ళమ్మాయిని చేసుకోనని తన తల్లిదండ్రులకు చెప్పాడు కనుకే అతని ఇష్టప్రకారం జరిపించారు తమ పెళ్ళి. జాధ్యలో ఈవిడ రుసరుసలేమిటి. దీనికంతకూ కారణం తన అత్తను లోబర్చుకొంది. ఆయన మంచితనాన్ని ఆసరా చేసుకొని ఇలా ఏపుకు తింటుంది తనను. అయినా ఈవిడ పెట్టిన ఆంక్షలకు తనెందుకు బెదరాలి. ఈవిడేమన్నా తన తల్లా, అత్తా కాను కదా! అత్తా, మామా, భర్త తనని తమలో ఒక మనిషిగా గుర్తించి తనని గౌరవిస్తున్నప్పుడు ఈ మధ్యలో మనిషి మాటలు తను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. అయినా ఆవిడ సూటిపోటి మాటలు మనమును గాయపరుస్తుంటే ఎన్ని రోజులు సహిస్తుంది. ఎలా ఓర్చుకొంటుంది. అందుకే ఆరోజు (ఒకరోజు రాత్రి) భర్తకు చెప్పిందామె. భార్యను సముదాయిస్తూ తల నిమురుతున్నాడేతప్ప నోరు విప్పి ఏ సమాధానం చెప్పలేకపోయాడు. ఏం చెప్పగలడు





మేము అతి నూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు అత్యాకర్షణీయముగా. నేత్రానందకరమైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లను తయారించుచున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లయి చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638 301.

P. B. No. No. 38 Phone No. 2465

తన తల్లిని బాగా తనవైపుకు తిప్పుకొంది. ఆవిడంటే బాగా గురి ఏర్పరచుకుంది. ఏ ఒక్కమాట ఆమెనన్నా అమ్మ బాధపడుతుంది. అందుకే వాళ్ళనేమీ అనలేక రోజా కేమీ చెప్పలేక వూరుకొన్నాడు. ఈవిడ బెడదవల్లే ఏమైనా వెళ్ళి ఏ చిన్న జాబ్ చూసుకొన్నా హాయిగా వుంటుందని అనుకోవడమే కానీ ఆమలుచేయలేక పోతున్నాడు.

తనకు లక్షలు వుండొచ్చు కాని అవి ఎందుకు తగలబెట్టినా విలువ వుండదు. రోజా పుట్టింటి వాళ్ళు మరీ అస్తిపరులు కారు. అలా అనేసి లేనివాళ్ళూ కాదు. మధ్య తరగతి కుటుంబీకులు. నీతి నిజాయితీగా బ్రతికేవాళ్ళు ఒక్కగానొక్క కూతురని ఎంతో మురిపెంగా పెంచారు. అందమైన ముఖం, చలాకీగల మనిషి రోజా. ఒకరి మాటకు పోదు. తనేమిటో తన వృత్తేమిటో అన్నట్లుంటుంది. ఆ వూరికంతా ఆ అమ్మాయే మంచి పిల్ల అనిపించుకొంది అందం, చదువు, సంస్కారంగల మనిషిగా అలాంటి అమ్మాయిని మనమెక్కడా చూడబోమని వూరి చిన్న పెద్దలతో సహా వారి మనసులో [illegible]టు చేసుకుంది. ఆ అమ్మాయికి వ్యతిరేకులు ఆమెమీద ఏం చెప్పబోయినా ఆమె చేసిన తప్పంటూ లేదు, కనపడదు. అవన్నీ తెలిసినవాడు కనుక తనదీ ఆ వూరే కనుక రోజాని అమితంగా ప్రేమించాడు. పెళ్ళి చేసుకొని తన యిల్లాలిని చేసుకొన్నాడు. రోజా కూడా అతని మంచితనానికి సంతోషించి తన అదృష్టానికి మురిసిపోయింది. మనసు బంగారం అనిపించుకొంటే చాలు అంతే కాని డబ్బు నగలు శాశ్వతం కావు.

కానీ ఈవిడ మనసు బంగారం కాకపోయినా కనీసం మర్యాదలు తెలియదు. తన ఇంటికి వచ్చిన అతిధికి మర్యాద చేయడం ఆమె జీవితంలో లేదు. మనిషిగా ప్రవర్తించదు. మధ్యతరగతి కుటుంబీకులు ఆమె దృష్టిలో ఏమీ లేని పేద వాళ్ళు అని చులకనగా చూస్తుంది. అందుకే లక్షల ఆస్తి వుండి అంత పిసినారిగా వున్న వ్యక్తిని ఆమె నొక్కదాన్ని చూసింది రోజా. ఇలాంటి మనిషిని తనింతవరకూ చూళ్ళేదు.

(సశేషం)

"మానో ఆర్ట్స్", 34/11, కాట్పాడి. వేలూరు-632 400.



With Best Compliments From

MANO Art

SLIDE & BLOCK

Makers

34/11, KATPADI ROAD,
VELLORE — 632004.

Edited and Published by A.N. Raghacachar, No. 10, Murugesa Mudali St., Madras-600 079
Printed by G. Kulasekaran at Giridhar Art Printers, 47, Badrian St., Madras-600 001